TELANGANA RISING 2047


T-SAT

# టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

నవంబర్ 2025

Vol. VIII, Issue 01





















టి-సాట్ అందిస్తున్న
ఉద్యోగ సమాచారంతో..

టి-సాట్ గతవార ప్రసార విశేషాలు మళ్ళీ
మీ టి-సాట్ టైమ్స్ ఈ-మ్యాగజైన్‌లో...

T-SAT

# టైమ్స్

E-Magazine from T-SAT NETWORK

ఇ-మ్యాగజైన్





**TSAT.TV**
**NOVEMBER 2025**
Vol. VIII, Issue 01
**http:softnet.telangana.gov.in**




పేదరికం, నిరక్షరాస్యత, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన వంటి సవాళ్లను అధిగమించి బాలలకు విద్య, శ్రేయస్సు, పోషకాహారం, సురక్షితమైన, ఆరోగ్యకరమైన బాల్యం అందించడం అందరి బాధ్యత. పిల్లల అభిప్రాయాలను గౌరవిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలి, సృజనాత్మక కృషిని ప్రోత్సహించాలి. అంతేకాదు, నేటి ఆధునిక ప్రపంచంలో పిల్లలు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లతో అనుబంధం పెంచుకుంటున్నందున వారి శ్రేయస్సును నిర్ధారించడానికి ఆన్‌లైన్ ప్రపంచంలోని సంభావ్య ప్రమాదాలు, ప్రయోజనాల గురించి వారికి అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. ఈ నేపథ్యంలో 1954 నుండి సార్వత్రిక బాలల దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం నవంబర్ 20న జరుపుకోడం ప్రారంభించారు. కొన్ని దేశాలు వేర్వేరు తేదీలలో దీనిని నిర్వహిస్తాయి. యూనివర్సల్ చిల్డ్రన్స్ డే అనేది ఐక్యరాజ్యసమితి బాలల నిధి అయిన UNICEF నిర్వహించే పనిలో భాగం. జీవించే హక్కు (ఆర్టికల్ 6), రక్షించబడే హక్కు (ఆర్టికల్ 32), NGOలు ఆర్టికల్ 45a ప్రకారం పిల్లలను సంరక్షించాలనేది అంతర్జాతీయ మానవ హక్కుల ఒప్పందం. వీటితో పాటు తల్లిదండ్రులు, సంరక్షకులు, విద్యావేత్తలు, సంఘాలు మన ప్రపంచంలో పిల్లల ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా కృషి చేసి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసి వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడగలరని ఆశిద్దాం!

*బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి*
*సీఈవో టి-సాట్*


- టెట్-2026: టి-సాట్ ప్రత్యక్ష, ప్రత్యేక అవగాహన తరగతులు
- తెలంగాణ పాఠశాల విద్యాశాఖ: విజ్ఞానాభివృద్ధి కార్యక్రమాలు
- మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ: ఈసీసీఈ డే ఓరియంటేషన్
- ఎన్ఎమ్ఎమ్ఎస్ పోటీ పరీక్షలపై ప్రత్యేక అవగాహన తరగతులు
- జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: అవగాహనా క్లాసులు
- ఐబిపిఎస్ గ్రామీణ బ్యాంకుల పోటీ పరీక్షలపై: టి-సాట్ శిక్షణ
- ఆర్ఆర్‌బి గ్రూప్-డి పరీక్షల కోసం టి-సాట్ గైడెన్స్ పాఠాలు
- ఇన్నోవేషన్: ఎలక్ట్రోలైట్స్ అండ్ నాన్ ఎలక్ట్రోలైట్స్ తయారీ
- నిరుద్యోగ యువత కోసం ఉద్యోగాలు, ప్రవేశాల సమాచారం
- ఆరోగ్యమిత్ర: రివిజన్ హిప్ అండ్ నీ రిప్లేస్‌మెంట్ సర్జరీ
- మనోమిత్ర: మితిమీతిన మానసిక ఒత్తిడి – క్షణికావేశంలో అనర్థాలు
- రైతుమిత్ర: యాసంగి నూనె గింజల పంటలలో సస్యరక్షణ చర్యలు
- టి-సాట్ ప్రసారం చేస్తున్న వచ్చే వారం కార్యక్రమాల సమాచారం


## టెట్-2026: టి-సాట్ ప్రత్యక్ష, ప్రత్యేక అవగాహన తరగతులు



టెట్-2026 అభ్యర్థుల కోసం టి-సాట్ డిజిటల్ ఫ్రీ కోచింగ్ కార్యక్రమాలను ప్రారంభించింది. ఐటి శాఖామాత్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పోస్టర్ ను సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టి-సాట్ అందిస్తున్న కంటెంట్ అభ్యర్థులందరికి ఉపయోగపడుతుందని, అందరూ సిద్ధం కావాలని సూచించారు. టి-సాట్ సీఈఓ బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి టెట్-2026 ఉద్దేశించి ఓరియెంటేషన్ క్లాసులతో పాటు 44 రోజుల పాటు సుమారు 200 ఎపిసోడ్స్ ప్రసారం చేయనున్నట్లు చెప్పారు. టి-సాట్

## IBPS

ఐబిపిఎస్ రూరల్ బ్యాంకింగ్ పోటీ పరీక్షలకు సంబంధించిన అవగాహన క్లాసులను ప్రతీరోజు సాయంత్రం నిపుణ ఛానల్ లో, ఉదయం విద్య చానల్ లో ప్రసారం చేస్తున్నది

Continued on page 06

## RRB GROUP - D

రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో గ్రూప్-డి ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. సికింద్రాబాద్ రీజన్ లో 3,992 పోస్టులకు గాను జరుగుతున్న పోటీ

Continued on page 07

## GENREAL STUDIES

నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలను కల్పించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ నోటిఫికేషన్లు ఇస్తూండటం పరిపాటి. ఆ దిశగా జరుగుతున్న అనేక రకాలైన ఉద్యోగాల కోసం

Continued on page 05

## AROGYAMITHRA

మోకాలి శస్త్రచికిత్స జరిగిన కొన్ని సంవత్సరాలకు అది వైఫల్యం చెందినా లేదా ప్రమాదాల చోటు చేసుకున్న సందర్భంలో మోకాలుకు రిప్లేస్‌మెంట్ చేయవలసి వస్తుందని

Continued on page 10

## RAITHUMITHRA

యాసంగిలో ముఖ్యమైన పంటల్లో నూనె గింజల సాగు ప్రధానమైనదని ఈ వారం రైతుమిత్ర కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు డా. ఒ. శైల తెలియజేశారు. యాసంగిలో నూనె

Continued on page 12

SUBSCRIBE NOW

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

నిపుణ ఛానల్ లో సాయంత్రం ఐదు నుండి ఏడు గంటల వరకు, విద్య ఛానల్ లో ఉదయం ఐదు నుండి ఏడు గంటల వరకు ప్రతీ రోజు నాలుగు గంటలపాటు ఈ ప్రత్యేక ప్రసారాలు ఉంటాయని పేర్కొన్నారు. మంగళవారం నాటి ఓరియెంటేషన్ కార్యక్రమంలో ఫిజిక్స్, బయోసైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై నిపుణులు డా.ఎ. సత్యనారాయణ, డా.ఎమ్. మల్లేష్, ఎన్. కవిత అవగాహన కల్పించగా, బుధవారం జరిగిన కార్యక్రమంలో శిశువికాసాభివృద్ధి, సోషల్ స్టడీస్, మ్యాథమేటిక్స్, తెలుగు సబ్జెక్టులపై అవగాహన కల్పించారు నిపుణులు టి. జాన్ రెడ్డి, ఎ. మార్కండేయ, పి. నరసింహులు మరియు శేఖర్.

## TGTET

| |
|---|
| TG TET 2026 - PAPER-1 \| EVS - Awareness Programme \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Science - Awareness Programme \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Social Studies - Awareness Programme \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| తెలుగు - అవగాహనా కార్యక్రమం \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| EVS - BHARATHA RAJYANGAM \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Biology - Vruksha Kanajaalaalu \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| Psychology - Introduction To Psychology \| T-SAT |
| TG TET 2026 - PAPER - \|\| \| తెలుగు - అవగాహనా కార్యక్రమం \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| EVS - My Family (నా కుటుంబం) \| T-SAT |
| TG TET 2026 - PAPER-2 \| Biology - Janthu kanajalalu (జంతు కణజాలాలు) \| T-SAT |
| TG TET 2026 - PAPER-1 \| Psychology: Growth and Development - Emotional Development \| T-SAT |
| TG TET 2026 - PAPER - \| \| తెలుగు - సంధులు (పార్ట్ -1) \| T-SAT |

## చరిత్రలో ఈ రోజు నవంబర్ 17

- అంతర్జాతీయ విద్యార్థి దినోత్సవం
- జాతీయ జర్నలిజం దినోత్సవం
- భారత్ కు చెందిన రచయిత మరియు రాజకీయనాయకుడు లాలా లజపతిరాయ్ మరణం – 1928
- కలకత్తా విశ్వనాథన్ (భారతీయ నటుడు మరియు విద్యావేత్త), మరణం – 2010
- చందా కొచ్చర్ పుట్టినరోజు (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మరియు ఐసిఐసిఐ బ్యాంక్ మేనేజింగ్ ప్రెసిడెంట్) – 1961
- ప్రముఖ తెలుగు సినిమా నటి రోజా పుట్టినరోజు – 1972
- శివసేన పార్టీ వ్యవస్థాపకుడైన బాల్ థాకరే మరణం – 2012

"పుస్తకం గొప్పతనం అందులో ఉన్న విషయం మీద ఆధారపడదు, అది మనకు అందించే ప్రేరణపై ఆధారపడి ఉంటుంది" – గాంధీజీ

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## తెలంగాణ పాఠశాల విద్యాశాఖ: విజ్ఞానాభివృద్ధి కార్యక్రమాలు




తెలంగాణ పాఠశాల విద్యా శాఖ నవంబర్ 2025 నుండి మార్చి 2026 మధ్య కాలంలో 67 ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమాలను టి-సాట్ వేదికగా ప్రసారం చేస్తుంది. ఇందులో విద్యార్థులను ఉద్దేశించి విద్యాభివృద్ధి, కౌమార భద్రత మరియు సాధికారత, జీవన నైపుణ్యాలు, విలువల విద్య, మానసిక శ్రేయస్సును కోరే వివిధ కార్యక్రమాలు ఉన్నాయి. సోమవారం జరిగిన ప్రత్యక్ష కార్యక్రమంలో ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియెట్ వరకు చదువుతున్న విద్యార్థుల కోసం రాష్ట్రంలో ప్రతీ సంవత్సరం జరిగే వివిధ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యకమాలను ఎస్‌సిఈఆర్‌టి సైన్స్ సూపర్‌వైజర్ ఎ. ఉమారాణి, నవమ్ సంస్థ మేనేజర్ ఎమ్. శ్రవణ్ విశ్లేషించారు. మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు భౌతిక, రసాయనశాస్త్ర అంశాలపై వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు ఉపాధ్యాయులు టి. శ్రీనివాసా చారి, డి. మధుసూధన రెడ్డి, ఎస్‌సిఈఆర్‌టి ఫ్యాకల్టీ సి.వి. హరి కృష్ణ. గురువారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థి దశ నుండే జీవననైపుణ్యాలు అలవడాలని, సమాజ శ్రేయస్సుకు పాటుపడాలని, తమ బంగారు భవిష్యత్తున్ను తీర్చిదిద్దుకోవాలని సైట్ సభ్యులు ఎమ్. కల్పన, డా. కె. రవికాంత్ రావు, స్వర్ణలత, హిమబిందు వివరించారు. శుక్రవారం జెండర్ అండ్ చైల్డ్ మేరేజెస్ అనే అంశంపై సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ డా. హెచ్. శిరీష, ప్రధానోపాధ్యాయురాలు శారద, యూనిసెఫ్ సభ్యులు మురళీకృష్ణ, చైల్డ్ ప్రొటక్షన్ ఆఫీసర్ ఇంతియాజ్, సైట్ సభ్యులు కల్పన, జెండర్ ఎక్స్‌పెర్ట్ మాధురి అవగాహన కల్పించారు.

## చరిత్రలో ఈ రోజు నవంబర్ 18

- ఒమన్ జాతీయ దినోత్సవం
- కార్ప్స్ ఆఫ్ ఇంజనీరింగ్ రైజింగ్ డే
- భారత జాతీయ జంతువు గా పెద్దపులి ని స్వీకరించారు – 1972
- జైపూర్ పునాది రోజు / పింక్ సిటీ (జైపూర్) డే – 1727
- మొట్టమొదట పుష్ బటన్ టెలిఫోన్ సేవలు ప్రారంభమైనాయి – 1963
- ప్రపంచ వయోజన దినోత్సవం
- భారతీయ సినీ నటి నయనతార పుట్టినరోజు – 1984
- భారతీయ సినిమా రంగంలో చిత్రనిర్మాత, దర్శకుడు మరియు నటుడు వి. శాంతారాం జననం - 1901

“చెయ్యాలి కాబట్టి చేయాలనే కంటే ఇష్టపడి చేసే పని వల్ల మనసుకు ఆనందం కలుగుతుంది” – రూజ్‌వెల్ట్


All Rights Reserved. Copyright ©2019 by SoFTNET

## మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ: ఈసిసిఈ డే ఓరియంటేషన్



మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈసిసిఈ డే నవంబర్ మాసం ఓరియంటేషన్ కార్యక్రమం టి–సాట్ వేదికగా గురువారం జరిగింది. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, విస్తరణ అధికారి బి. కరుణ శ్రీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ బాలల సంరక్షణ, విద్యా దినోత్సవాన్ని 4వ శనివారం జరుపుకోబోతున్నామని అన్నారు. దీని ముఖ్య ఉద్దేశం అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించబడుతున్న ప్రీస్కూల్ కార్యక్రమాలను పిల్లల తల్లిదండ్రులకు, సంరక్షకులకు, కమ్యూనిటీ సభ్యులకు తెలియజెప్పడం అని, నవంబరు నెలలోని ఈసిసిఈ డే నేపథ్యంలో భాగంగా స్పోర్ట్స్ అండ్ డాన్స్ అంశాలను తల్లిదండ్రులకు వివరిస్తున్నామన్నారు. మహిళాభివృద్ధి శాఖ విస్తరణ అధికారి జి. విజయలక్ష్మి మాట్లాడుతూ అక్టోబరు నెలలోని ఈసిసిఈ డే థీమ్ పేరెంట్ అంగన్వాడి టీచర్స్ మీటింగ్ ద్వారా పిల్లలు ఎన్నో అంశాలు నేర్చుకున్నారని పేర్కొన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ సభ్యులు సాయి మద్దిరాల నవంబరు మాసం థీమ్ అయిన స్పోర్ట్స్ అండ్ డాన్స్ కార్యక్రమాలను ఏవిధంగా పిల్లలకు, తల్లిదండ్రులకు నేర్పించాలో వివరించారు.

## ఎన్ఎమ్ఎమ్ఎస్ పోటీ పరీక్షలపై ప్రత్యేక అవగాహన తరగతులు




ఎనిమిదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం ఆర్థిక సహాయాన్ని అందించే మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రతీ ఏటా టి–సాట్ శిక్షణా తరగతులను ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. నవంబర్ 23న జరుగుతున్న ఎన్ఎమ్ఎమ్ఎస్ పరీక్షల కోసం టి–సాట్ ప్రసారం చేసిన గతవారం పాఠాలను పరిశీలిద్దాం. గణితం సబ్జెక్టులో భాగంగా మ్యాట్ కు సంబంధించిన క్యూబ్ అండ్ క్యూబాయిడ్, ఇమేజెస్ ఎనాలసిస్, క్యారక్టర్ పజిల్స్ అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. ఫిజిక్స్ సబ్జెక్టులో భాగంగా కోల్ అండ్ పెట్రోలియమ్, సింథటిక్ ఫైబర్స్ అండ్ ప్లాస్టిక్స్, ఎలక్ట్రిక్ కండక్టవిటీ ఆఫ్ లిక్విడ్స్, డైరక్షన్ సెన్స్ టెస్ట్ అంశాలను సమగ్రంగా వివరించారు.

| NMMS |
| --- |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Cube and Cuboid \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Physics - Coal And Petroleum \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Physics - Synthetic Fibres & Plastics \| T-SAT |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Non Verbal Reasoning (Part-1) \| T-SAT |
| NMMS - SAT (Scholarship) Exam - 2025 \| Physics - Electric Conductivity of Liquids \| T-SAT |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Image Analysis (Non - Verbal Reasoning) (Part-2) \| T-SAT |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Character Puzzles (Non - Verbal Reasoning) (Part-1) |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Direction Sense Test (Part-1) \| T-SAT |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Character Puzzles (Non - Verbal Reasoning) (Part-2) |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Direction Sense Test (Part-2) \| T-SAT |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Character Puzzles (Verbal Reasoning) (Part-3) \| T-SAT |
| NMMS - MAT (Scholarship) Exam - 2025 \| Maths - Direction Sense Test (Part-3) \| T-SAT |



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్: అవగాహనా తరగతులు




నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలను కల్పించే దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ నోటిఫికేషన్లు ఇస్తూండటం పరిపాటి. ఆ దిశగా జరుగుతున్న అనేక రకాలైన ఉద్యోగాల కోసం ఔత్సాహిక నిరుద్యోగులు నోటిఫికేషన్లు విడుదలైన నాటినుంచి చదవటం ప్రారంభిస్తారు. అలాగే పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, వీడియో పాఠాల కోసం లైబ్రరీలను, ఛానల్స్ ను వెతుకుతుంటారు. ఈ నేపథ్యంలో ఒకేచోట అన్నింటికి పరిష్కారం లభించేలా జనరల్ స్టడీస్ ఫర్ ఆల్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్ శీర్షికన ప్రతీరోజు నిపుణ, విద్య ఛానళ్ళలో అవగాహన తరగతులను ప్రసారం చేస్తున్నది. ఈ వారం బయోసైన్స్, ప్రాచీన తెలంగాణ చరిత్ర, తెలంగాణ జాగ్రఫీ, తెలంగాణ ఎకానమీ పాఠ్యాంశాలపై నిపుణులు అవగాహన చేసిన ప్రత్యేక కార్యక్రమాలు ప్రసారమయ్యాయి.

| GENERAL STUDIES FOR ALL COMPETITIVE EXAMS |
|---|
| General Science - Biology - Reproductive System (Part-1) \| General Studies for All CE \| T-SAT |
| Telangana History (Modern) - పరిచయం - ప్రాచీన చరిత్ర (Part-2) \| General Studies for All CE |
| Telangana Geography - తెలంగాణ పరిశ్రమలు మరియు సేవారంగం (పార్ట్ -2) \| General Studies for All CE |
| Telangana Economy - Prasthutha Arthika Sthiti (Part-1) \| General Studies for All Competitive Exams |
| Telangana Geography - Telangana Tourism Sector (పర్యాటక రంగం) \| General Studies for All CE \| T-SAT |
| Telangana Economy - Prasthutha Arthika Sthiti (Part-2) \| General Studies for All Competitive Exams |
| Telangana Economy - Prasthutha Arthika Sthiti (Part-3) \| General Studies for All Competitive Exams |
| Telangana History (Ancient) - Shathavahanulu (శాతవాహనులు) (Part-1) \| GS for All CE \|\| T-SAT |
| General Science - Biology - Respiratory System (శ్వాస వ్యవస్థ) \| General Studies for All CE \| T-SAT |
| Telangana Geography - Transport (తెలంగాణ రవాణా వ్యవస్థ) (Part-1) \| General Studies for All CE \| TSAT |
| General Science - Biology - Excretory System (విసర్జక వ్యవస్థ) \| General Studies for All CE \| T-SAT |
| Telangana History (Ancient) - Shathavahanulu (శాతవాహనులు) (Part-2) \|\| GS for All CE \|\| T-SAT |
| General Science - Biology - Sense Organs (Part-1) \| General Studies for All CE \| T-SAT |
| Telangana History (Ancient) - Shathavahanulu (శాతవాహనులు) (Part-3) \|\| GS for All CE \|\| T-SAT |
| Telangana Geography - Telangana Population \| General Studies for All Competitive Exams \| T-SAT |
| Telangana Economy - Vyavasaya Rangam (Part-2) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| General Science - Biology - Sense Organs (Part-2) \| General Studies for All CE \| T-SAT |
| Telangana History (Ancient) - Ikshavaku Dynasty (ఇక్ష్వాకులు) \|\| GS for All CE \|\| T-SAT |
| Telangana Economy - Vyavasaya Rangam (Part-3) \| General Studies for All Competitive Exams \| T-SAT |
| World Geography - Solar System (Part-1) \| General Studies for All Competitive Exams \| T-SAT |

"సంజాయిషీలు ఇచ్చుకుంటూ పోతే సమయం వృథాయే. తెలిసిన వాళ్లకది అవసరం లేదు, తెలియని వాళ్లకి చెప్పనవసరం లేదు" – జార్జ్ బెర్నార్డ్ షా

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## ఐబిపిఎస్ గ్రామీణ బ్యాంకుల పోటీ పరీక్షలపై: టి–సాట్ శిక్షణ




ఐబిపిఎస్ రూరల్ బ్యాంకింగ్ పోటీ పరీక్షలకు సంబంధించిన అవగాహన క్లాసులను ప్రతీరోజు సాయంత్రం నిపుణ ఛానల్ లో, ఉదయం విద్య చానల్ లో ప్రసారం చేస్తున్నది టి–సాట్. ఔత్సాహిక పోటీదారులు సమయానుకూలంగా పరిశీలించడానికి అనుకూలంగా టి–సాట్ వివిధ యాప్ లలో వీటిని నిక్షిప్తం చేయడం జరిగింది. అలాంటి అవగాహన క్లాసులు గతవారం ప్రసారమైన వాటిని పరిశీలిద్దాం. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ లో దత్తాంశ వివరణ, జ్యామెట్రీ అంశంలో ఐదు భాగాలు, జనరల్ ఇంగ్లీష్ సబ్జెక్టులో ఫిల్ ఇన్ ద బ్లాంక్స్, యాక్టివ్ వాయిస్ అండ్ పాసివ్ వాయిస్, డైరెక్ట్ అండ్ ఇండైరెక్ట్ స్పీచ్, ఇడియమ్స్ అండ్ ఫ్రేజెస్ వంటి అంశాలను నిపుణులు వివరించారు. న్యూమెరికల్ అబిలిటీలో భాగంగా వాల్యూమ్స్ అండ్ సర్ఫేస్ ఏరియాస్, నంబర్ సిస్టమ్ నాలుగు భాగాలు, డెసిమల్ ఫ్రేక్షన్స్ అంశాలపై అవగాహన కార్యక్రమాలు ప్రసారమయ్యాయి.

| IBPS |
| --- |
| IBPS Crash Course - Quantitative Aptitude - Data Interpretation (దత్తాంశ వివరణ) \| T-SAT |
| IBPS Crash Course - General English - Active Voice and Passive Voice \| T-SAT |
| IBPS Crash Course - Pure Maths - Volumes & Surface Areas (Part-4) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Ratio and Proportion (Part-3) \| T-SAT |
| IBPS Crash Course - General English - Tenses - Direct and Indirect Speech (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Number System (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - General English - Tenses - Direct and Indirect Speech (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Number System (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Geometry (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Geometry (Part-3) \| T-SAT |
| IBPS Crash Course - General English - Idioms and Phrases (Part-1) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Number System (Part-3) \| T-SAT |
| IBPS Crash Course - General English - Idioms and Phrases (Part-2) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Number System (Part-4) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Geometry (Part-4) \| T-SAT |
| IBPS Crash Course - Quantitative Aptitude - Geometry (Part-5) \| T-SAT |
| IBPS Crash Course - Pure Maths - Decimal Fractions \| T-SAT |
| IBPS Crash Course - General English - One Word Substitutions (Part-1) \| T-SAT |



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## ఆర్ఆర్‌బి గ్రూప్–డి పరీక్షల కోసం టి–సాట్ గైడెన్స్ పాఠాలు




రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ ఆధ్వర్యంలో గ్రూప్–డి ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. సికింద్రాబాద్ రీజన్ లో 3,992 పోస్టులకు గాను జరుగుతున్న పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని శిక్షణా తరగతులను ప్రసారం చేస్తోంది. టి–సాట్ నెట్వర్క్ నిపుణ, విద్యా ఛానళ్ళలో ప్రసారం అవుతున్న గత వారం క్లాసులను పరిశీలిద్దాం. జనరల్ నాలెడ్జ్ కు సంబంధించిన ఫోక్ అండ్ క్లాసికల్ డాన్సెస్ ఆఫ్ ఇండియా, ఆటమిక్ అండ్ న్యూక్లియర్ పవర్ ప్లాంట్స్, నేషనల్ పార్క్స్ ఆఫ్ ఇండియా మొదలైన అంశాలు ప్రసారమయ్యాయి. రీజనింగ్ సబ్జెక్టులో క్యూబ్ అండ్ క్యూబాయిడ్, కౌంటింగ్ నంబర్ ఆఫ్ ఫిగర్స్, డాట్ లొకేషన్, మిర్రర్ అండర్ వాటర్ ఇమేజెస్ వంటి అంశాలను నిపుణులు వివరించారు. మోడరన్ ఇండియన్ హిస్టరీలో భారత జాతీయ కాంగ్రెస్, మితవాదులు, అతివాద యుగం, శాశనోల్లంఘణ ఉద్యమాలపై నిపుణులు విశ్లేషించారు.

| RRB GROUP D - 2025 |
| --- |
| RRB Group - D \| General Knowledge - Folk & Classical Dances Of India (Part-1) \| T-SAT |
| RRB Group - D \| Reasoning (Non-Verbal) - Cube and Cuboid (Part-2) \| T-SAT |
| RRB Group - D \| Indian Economy - Aarthika Samskaranalu (ఆర్థిక సంస్కరణలు) (Part-2) \| T-SAT |
| RRB Group D - General Awareness - Indian History (Modern) - భారత జాతీయ కాంగ్రెస్ (పార్ట్-1) \| T-SAT |
| RRB Group - D \| General Knowledge - Folk & Classical Dances of India (Part-2) \| T-SAT |
| RRB Group - D \| Reasoning (Non-Verbal) - Counting Number of Figures (Part-1) \| T-SAT |
| RRB Group - D \| Indian Economy - Development Index \| T-SAT |
| RRB Group D - General Awareness - Indian History (Modern) - Indian National Movement (Part-2) |
| RRB Group - D \| Reasoning (Non-Verbal) - Counting Number of Figures (Part-2) \| T-SAT |
| RRB Group - D \| Indian Economy - Development International Trade (Part-1)\| T-SAT |
| RRB Group - D \| General Knowledge - Atomic & Nuclear Power Plants In India \| T-SAT |
| RRB Group D - General Awareness - Indian History (Modern) - మితవాదులు (Moderate - Era) \| T-SAT |

"ఒక రోజు నవ్వకుండా ఉన్నామంటే ఆ రోజంతా వ్యర్థమైనట్లే" – చార్లీచాప్లిన్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## లో కాస్ట్ మోడల్ మేకింగ్: ఎలక్ట్రోలైట్స్ అండ్ నాన్ ఎలక్ట్రోలైట్స్ తయారీ




ఎస్‌సిఈఆర్‌టి, అగస్త్య ఇంటర్నేషనల్, నవమ్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఇన్నోవేషన్ కార్యక్రమాలు టి–సాట్ వేదికగా ప్రతీ శుక్రవారం ప్రసారం అవుతున్న సంగతి తెలిసిందే. ఈ శుక్రవారం లో కాస్ట్ మోడల్ మేకింగ్ లో భాగంగా ఎలక్ట్రోలైట్స్ అండ్ నాన్ ఎలక్ట్రోలైట్స్ అంశాలను తక్కువ ఖర్చుతో ఎలా తయారు చేయవచ్చో ప్రయోగాల రూపంలో తయారుచేసి చూపించారు విషయ నిపుణులు వి. సుధాకర్. ఇందులో పాల్గొన్న విద్యార్థినులు ప్రవళిక, వర్షిణి ప్రయోగాలను ప్రత్యక్షంగా చూసి నేర్చుకున్నారు. ముందుగా ఒక చెక్కముక్క, బ్యాటరీ బాక్స్, రెండు చిన్న బ్యాటరీలు, వైర్, రెండు కాపర్ షీట్స్, రెండు ఎల్‌ఇడి బల్బులు, రెండు మేకులు తీసుకుని విద్యుత్తును ఎలా రాబట్టవచ్చో లేదా బల్బు ఎలా వెలుగుతుందో ప్రయోగం ద్వారా నిరూపించారు నిపుణులు సుధాకర్. అలాగే మరికొన్ని ప్రయోగాల ద్వారా ఎలక్ట్రోలైట్స్ అండ్ నాన్ ఎలక్ట్రోలైట్స్ ఉత్పత్తి గురించి వివరించారు.

## చరిత్రలో ఈ రోజు నవంబర్ 19

- జాతీయ సమైక్యతా దినోత్సవం (ఇందిరా గాంధీ పుట్టినరోజు) – 1917
- ప్రపంచ టాయిలెట్ డే
- అంతర్జాతీయ పురుషుల దినోత్సవం
- పిల్లల వేధింపుల నివారణకు ప్రపంచ దినోత్సవం
- తొమ్మిదవ ఆసియా క్రీడలు ఢిల్లీలో ప్రారంభమయ్యాయి – 1982
- భారతదేశానికి చెందిన మల్లయోధుడు దారా సింగ్ జననం – 1928
- భారతీయ సినీ నటి, మిస్ యూనివర్స్ 1994 (విజేత) సుస్మితా సేన్ పుట్టినరోజు – 1975

## నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం

### ఉద్యోగాలు :

- ముంబై – న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ లో డిప్యూటీ మేనేజర్, జూనియర్ హిందీ ట్రాన్స్లేటర్ పోస్టులు
- తెలంగాణ టెట్ ఎగ్జామ్స్ షెడ్యూల్ –TGTET January 2026: తెలంగాణ టెట్ పరీక్ష తేదీలు జనవరి 3 నుంచి 31 వరకు, రోజూ రెండు సెషన్ లలో ఉదయం 9 నుంచి 11:30 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 4:30గంటల వరకు నిర్వహిస్తారు. దరఖాస్తు నవంబర్ 15 నుంచి 29 వరకు, పూర్తి ఎగ్జామ్స్ షెడ్యూల్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి.

"నేను సత్యమే పలుకుతాను. ఎవరినో సంతృప్తి పరచడం కోసం నా విధి నిర్వహణలో వెన్ను చూపలేను" – సర్దార్ వల్లభాయ్ పటేల్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET
Continuation...

# నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ నోటిఫికేషన్ల సమాచారం

## ఉద్యోగాలు :

- బ్యాంక్ ఆఫ్ బరోడాలో అప్రెంటిస్ పోస్టులు
- న్యూఢిల్లీ – డిజిటల్ ఇండియా కార్పొరేషన్ లో సీనియర్ సైబర్ సెక్యూరిటీ మేనేజర్ ,బిజినెస్ అనలిస్ట్ ,డేటా సైంటిస్ట్ తదితర పోస్టులు
- ఏఎఫ్ క్యాట్(1) – ఎయిర్ ఫోర్స్ లో ఆఫీసర్ పోస్టులు
- కేంద్రీయ ,నవోదయ విద్యాలయాల్లో టీచింగ్ ,నాన్ టీచింగ్ పోస్టులు
- ఉత్తరప్రదేశ్ – ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లో ఫ్యాకల్టీ పోస్టులు
- బ్యాంక్ ఆఫ్ బరోడాలో డిప్యూటీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ,డిప్యూటీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ ,డిప్యూటీ హెడ్ ఐఎస్ సెక్యూరిటీ ఆఫీసర్ తదితర పోస్టులు
- ఇస్రో – నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ లో టెక్నీషియన్ బీ డ్రాఫ్ట్స్ మ్యాన్ పోస్టులు
- మినీరత్న కంపెనీ టి.హెచ్.డి.సి ఇండియా లిమిటెడ్ లో మైన్ సర్వేయర్ ,మైన్ జూనియర్ ఓవర్ మ్యాన్ ,అసిస్టెంట్ మేనేజర్ ,సీనియర్ మెడికల్ ఆఫీసర్ తదితర పోస్టులు
- రాజన్న సిరిసిల్లా జిల్లా – వైద్య కళాశాలలోప్రొఫెసర్ ,అసిస్టెంట్ ప్రొఫెసర్ ,సీనియర్ రెసిడెంట్ తదితర పోస్టులు
- ఇంటెలిజెన్స్ బ్యూరోలో మల్టి టాస్కింగ్ స్టాఫ్ పోస్టులు
- ప్రభుత్వ సంస్థ న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ లో ప్రాజెక్ట్ సైంటిస్ట్ ,ప్రాజెక్ట్ ఇంజినీర్స్ ,ప్రాజెక్ట్ అసిస్టెంట్ పోస్టులు
- భారత ప్రభుత్వ సంస్థ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్ డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ ఆఫీస్ ఆఫ్ ది కమిషనర్ ఆఫ్ కస్టమ్స్ లో ట్రేడ్స్ మ్యాన్ ,సీనియర్ స్టోర్ కీపర్ తదితర పోస్టులు
- బ్యాంక్ ఆఫ్ బరోడాలో జోనల్ రిసీవబుల్ మేనేజర్ ,ప్రాసెస్ మేనేజర్ ,ఫ్లోర్ మేనేజర్ తదితర పోస్టులు
- మెదక్ – ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో డిప్యూటీ మేనేజర్ ,జూనియర్ మేనేజర్ పోస్టులు



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## చరిత్రలో ఈ రోజు నవంబర్ 20

- ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం
- ఆఫ్రికా పారిశ్రామికీకరణ దినం
- పాల్వాయి గోవర్ధన్ రెడ్డి జయంతి (కాంగ్రెస్) – 1936
- మైసూరు రాజు టిప్పు సుల్తాన్ జననం – 1750
- భోగరాజు పట్టాభి సీతారామయ్య 1923 లో మచిలిపట్నంలో ఆంధ్ర బ్యాంకును స్థాపించారు
- ఐ.ఐ.టి. రామయ్యగా అందరికీ సుపరిచితుడైన చుక్కా రామయ్య పుట్టినరోజు – 1925
- తెలుగు సినిమా దర్శకుడు మరియు రచయిత వంశీ పుట్టినరోజు – 1956

### ఆరోగ్యమిత్ర: రివిజన్ హిప్ అండ్ నీ రిప్లేస్‌మెంట్ సర్జరీ




మోకాలి శస్త్రచికిత్స జరిగిన కొన్ని సంవత్సరాలకు అది వైఫల్యం చెందినా లేదా ప్రమాదాల చోటు చేసుకున్న సందర్భంలో మోకాలుకు రిప్లేస్‌మెంట్ చేయవలసి వస్తుందని నీ అండ్ రిప్లేస్‌మెంట్ డాక్టర్ ఇ. క్రిష్ణ కిరణ్ అన్నారు. ఆరోగ్యమిత్ర కార్యక్రమంలో "రివిజన్ హిప్ మరియు నీ రిప్లేస్‌మెంట్" అనే అంశంపై డాక్టర్ కిరణ్ మాట్లాడుతూ రివిజన్ సర్జరీల వలన సంక్లిష్టమైన పరిస్థితులు చోటు చేసుకుంటాయని, ఎముకకు నష్టం వాటిల్లుతుందని, మునుపటి సర్జరీ వలన కండరాల శక్తి సన్నగిల్లవచ్చని, అలాంటి వాటికి రీ సర్జరీ చేయటం కష్టమౌతుందని అన్నారు. రివిజన్ హిప్ లేదా మోకాలు శస్త్రచికిత్స అవసరం అయ్యే ప్రధాన కారణాలు, ఇంప్లాంట్ సడలడం లేదా దెబ్బతినడం ప్రారంభమైనప్పుడు రోగి తప్పకుండా గుర్తించాల్సిన హెచ్చరిక లక్షణాలు, ఇంప్లాంట్ సమస్యలను గుర్తించడంలో ఎక్స్-రే, సీటీ, ఎమ్ఆర్ఐ స్కేనింగ్స్ ఎంతవరకు అవసరం, అలాగే ఆధునిక టెక్నాలజీలు సమస్యలను ముందుగానే కనుగొని రివిజన్ ను నివారించగలవా? మొదలైన

## చరిత్రలో ఈ రోజు నవంబర్ 21

- ప్రపంచ టెలివిజన్ రోజు
- ప్రపంచ మత్స్య దినోత్సవం
- ప్రపంచ హలో డే
- ప్రఖ్యాత శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత, చంద్రశేఖర్ వెంకటరామన్ మరణం – 1970
- పోప్ బెనెడిక్ట్ XV (కాథలిక్ చర్చి అధిపతి) పుట్టినరోజు – 1854
- స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి తపాలా బిళ్ళ విడుదలయింది. దీని విలువ మూడున్నర అణాలు – 1947

"పూల వాసన గాలి వాలును బట్టి వ్యాపిస్తుంది. మనిషి మంచిదనం మాత్రం నాలుగుదిక్కులకూ వ్యాపిస్తుంది" – చాణక్యుడు

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## మనోమిత్ర: మితిమీతిన మానసిక ఒత్తిడి – క్షణికావేశంలో అనర్ధాలు




మనసును నియంత్రించుకోలేక, దానికి లొంగిపోయి, మానసికంగా కృంగిపోతున్న వాటిని మానసిక సమస్యలుగా పేర్కొంటామని సైకాలజిస్ట్ డా. చిన్మయి తమ్మారెడ్డి అన్నారు. మనోమిత్ర కార్యక్రమంలో "మితిమీతిన మానసిక ఒత్తిడి–క్షణికావేశంలో అనర్ధాలు" అనే అంశంపై మాట్లాడుతూ మనిషి మానసిక స్థితి సమతుల్యంగా, నియంత్రణలో ఉండాలని, ఆందోళనకు లోను కాకూడదని అన్నారు. బాంధవ్యాలు, కోపం, తమపై నమ్మకం లేకపోవడం, నష్టం వాటిల్లిన సంఘటనలు, అలవాట్లు, భయం, మానసిక రుగ్మతలతో కూడిన మానసిక ఒత్తిడులతో క్షణికావేశానికి లోనైతే అనర్ధాలు జరుగుతాయని పేర్కొన్నారు. అలాంటి వారికి మంచి వాతావరణాన్ని సృష్టించగలిగితే కోలుకోడానికి వీలుంటుందని, అందుకు కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, సమాజం వాళ్ళని పరిశీలిస్తూ వారికి తగిన చేయూతనిస్తే తొందరగా కోలుకోగలరని అన్నారు. సమస్యనుండి విముక్తి కలిగించడానికి సైకాలజిస్టులు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించేలా కృషి చేయగలరని చిన్మయి అన్నారు.

## చరిత్రలో ఈ రోజు నవంబర్ 22

- లెబనాన్ జాతీయ దినోత్సవం – 1943
- ఇంటర్‌బ్యాంక్ మొబైల్ పేమెంట్ సర్వీస్, దేశంలో మొట్టమొదటి సేవ ముంబైలో ప్రారంభించబడింది – 2010
- బాబా ఆమ్టే కు ఐరాస మానవహక్కుల పురస్కారం లభించింది – 1988
- ప్రముఖ సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ మరణం – 2016
- శ్రీమతి లతా మంగేష్కర్ రాజ్యసభకు నామినేట్ అయ్యారు – 1999
- జర్మన్ టెన్నిస్ క్రీడాకారుడు బోరిస్ బెకర్ పుట్టినరోజు – 1967
- భారతీయ మహిళా రసాయన శాస్త్రవేత్త అసీమా ఛటర్జీ మరణం – 2006
- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ ఎల్‌కే ఝా జయంతి – 1913
- అమెరికా సంయుక్త రాష్ట్రాల మాజీ అధ్యక్షుడు జాన్ F. కెన్నెడీ వర్ధంతి - 1963

"బాధ మనల్ని బలవంతులను చేస్తుంది, వైఫల్యం విజయానికి కావాల్సిన వివేకాన్ని సమకూర్చుతుంది– సిసిరో

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

## రైతుమిత్ర: యాసంగి నూనె గింజల పంటలలో సస్యరక్షణ చర్యలు



యాసంగిలో ముఖ్యమైన పంటల్లో నూనె గింజల సాగు ప్రధానమైనదని ఈ వారం రైతుమిత్ర కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు డా. ఒ. శైల తెలియజేశారు. యాసంగిలో నూనె గింజల సాగు చేయడానికి అనుకూలమైన నేలల గురించి తెలిపారు. అదేవిధంగా నువ్వులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు, కుసుమ పంటల సాగులో వచ్చే పేనుబంక, రసం పీల్చే, ఆకుతొలుచు, శనగ పచ్చ, రబ్బరు పురుగులు, కత్తెర పురుగు వాటికి వచ్చే తెగుళ్లు నివారణ చర్యలు, విత్తనోత్పత్తి, సస్యరక్షణ యాజమాన్యం గురించి తగిన జాగ్రత్తలు వివరించారు. అలాగే అనువైన రసాయన ఎరువులను శాస్త్రవేత్తల ద్వారా తెలుసుకొని వినియోగిస్తే ఎక్కువ లాభం పొందవచ్చని రైతులకు సలహాలు, సూచనలు అందించారు.

## చరిత్రలో ఈ రోజు నవంబర్ 23

- 20వ శతాబ్దంలో ప్రసిద్ధి చెందిన మతగురువు సత్య సాయి బాబా జననం – 1926
- ప్రముఖ వృక్ష శాస్త్రవేత్త, జగదీశ్ చంద్ర బోస్ మరణం – 1937
- నీరాద్ సి. చౌదరి జన్మదినం (ప్రముఖ రచయిత) – 1897
- వాల్‌చంద్ హిరాచంద్ జయంతి (ఆర్థికవేత్త) – 1882
- ప్రసార భారతి చట్టం అమల్లోకి వచ్చింది – 1997
- దక్షిణాఫ్రికా మాజీ క్రికెట్ ఆటగాడు గ్యారీ కిర్‌స్టన్ పుట్టినరోజు – 1967
- తెలుగు సినిమా నటుడు అక్కినేని నాగ చైతన్య పుట్టినరోజు – 1986



"ఎదురుదెబ్బ తగిలినప్పుడు నిరాశ పడకూడదు, జీవితం మనకేదో నేర్పేందుకు ప్రయత్నిస్తోందని గ్రహించాలి" – హెన్రీ ఫోర్డ్

All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

# T-SAT NETWORK

## NEXT WEEK PROGRAMMES

## వచ్చే వారం ప్రత్యేక, ప్రత్యక్ష కార్యక్రమాలు

ప్రత్యక్ష ప్రసారాలు: నిపుణ లో

ప్రత్యక్ష ప్రసారాలు: విద్య లో

నవంబర్ 24th Rythumithra

04:00PM – 05:00PM

నవంబర్ 26th Saagu Chattalu

04:00PM – 05:00PM

నవంబర్ 27th MANO MITHRA

04:00PM – 05:00PM

నవంబర్ 28th Aarogya Mithra

04:00PM – 05:00PM

నవంబర్ 29th Vyavasayam

04:00PM – 05:00PM

నవంబర్ 30th Spoorthy

11:00AM – 12:00PM





All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET

| ప్రత్యేక ప్రసారాలు: నిపుణ | ప్రత్యేక ప్రసారాలు: విద్య |
|---|---|
| నవంబర్ 25th Horticulture 04:00PM – 05:00PM<br>నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు<br>VYAVASAYAM SPECIAL 05:00AM – 06:00AM<br>నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు<br>GS FOR ALL COMPETITIVE EXAMS<br>12:00PM – 01:00PM 03:00PM – 04:00PM<br>నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు<br>CURRENT AFFAIRS 01:30PM – 02:00PM<br>నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు<br>DR. BRAOU 02:00PM – 03:00PM<br>నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు<br>TG TET – 2026 05:00PM – 05:30PM<br>05:30PM – 06:00PM 06:00PM – 06:30PM<br>06:30PM – 07:00PM నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు<br>IBPS/RRB 07:00PM – 07:30PM 07:30PM – 08:00PM<br>08:00PM – 09:00PM | నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు TG TET - 2026<br>05:00AM – 05:30AM 05:30AM – 06:00AM 06:00AM – 06:30AM<br>06:30AM – 07:00AM నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు IBPS/RRB<br>07:00AM – 07:30AM 07:00AM – 08:00AM 08:00AM – 09:00AM<br>నవంబర్ 24 నుంచి నవంబర్ 29 వరకు SIET<br>09:30AM - 10:00AM 10:00AM - 10:30AM 12:00PM - 12:30PM<br>01:30PM - 02:00PM 02:00PM - 02:30PM 03:00PM - 03:30PM<br>03:45PM - 04:15PM నవంబర్ 30th AAROGYAMITHRA<br>11:00AM - 12:00PM నవంబర్ 30th MANOMITHRA<br>12:00PM – 01:00PM నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు DR. BROAU<br>12:30PM – 01:30PM నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు<br>CURRENT AFFAIRS 03:10PM – 03:35PM<br>నవంబర్ 24 నుంచి నవంబర్ 30 వరకు GS FOR ALL COMPETITIVE EX-<br>AMS 05:00PM - 05:30PM 05:30PM - 06:00PM<br>09:00PM - 09:30PM 09:30PM - 10:00PM నవంబర్ 24th<br>Spoorthy 07:00PM – 08:00PM |

Editorial Team

Bodanapally Venugopal Reddy, CEO T-SAT

Sadiq Pasha, Executive Director; P. Linga Reddy, General Manager; M. Narsinga Rao, Manager-Graphics/Animation;
B. Suryanarayana; Dr. N. Bhupal Reddy; Gangadi Sudheer ; M.V. Sowjanya; K. Raghavender Reddy

Watch Live
YouTube Subscribe — https://www.youtube.com/tsatnetwork
LIKE US ON facebook — https://www.facebook.com/tsatnetwork
Follow us on X — https://www.x.com/tsatnetwork
SUBSCRIBE NOW
GET IT ON Google Play
DOWNLOAD ON THE App Store



All Rights Reserved. Copyrights ©2019 by SoFTNET